క్లుప్తంగా

ఖానాపూర్ సర్పంచ్‌కు సన్మానం

మక్తల్: ఖానాపూర్ సర్పంచ్ నర్సిములును రాష్ట్రస్థాయిల్లో గ్రామానికి స్వపరిపాలన విభాగంలో అవార్డు రావడంపై మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి శాలువాతో ఎంపీడీఓ కార్యాలయంలో సన్మానించారు. ఆయనను మిగితా వారు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

సోదరభావంతో మెలగాలి

మక్తల్: పట్టణంలో షరిఫా మసీద్ వద్ద అన్వర్ హుసేన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిట్టి రామ్మోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతిఒక్కరూ కుల మతాల తారతమ్యం లేకుండా సోదరభావంతో మెలగాలని, ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ నర్సింహగౌడ్, రాజేష్‌గౌడ్, మక్తల్ సీఐ సీతయ్య, ఎస్ఐ పర్వతాలు, నజీర్, హమీద్, నూరుద్దీన్, అన్వార్, రఫీ, మున్వార్, మన్నాన్, కభి సాబ్ తదితరులు పాల్గొన్నారు.

పెసలు క్వింటా రూ.8,529

నారాయణపేట: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం పెసలు క్వింటా ధర గరిష్ఠంగా రూ.8,529, కనిష్ఠంగా రూ.7,100 పలికింది. శనగలు రూ.5,151, ఆముదాలు గరిష్ఠంగా రూ.5,629, కనిష్ఠంగా రూ.5,555, వేరుశనగ గరిష్ఠంగా రూ.6,250, కనిష్ఠంగా రూ.3,601, జొన్నలు గరిష్ఠంగా రూ.5,180, కనిష్ఠంగా రూ.4,615, అలసందలు గరిష్ఠంగా రూ.6,672, కనిష్ఠంగా రూ.4,811, వడ్లు హంస గరిష్ఠంగా 2,020, కనిష్ఠంగా రూ.1,650, ఎర్రకందులు రూ.8,160, తెల్లకుసుమలు గరిష్ఠంగా రూ.4,141, కనిష్ఠంగా రూ.4,109, పత్తి గరిష్ఠంగా రూ.7,850, కనిష్ఠంగా రూ.4,500 ధర పలికింది.

పోస్టర్ విడుదల



మక్తల్: ఉస్మానియా యూనివర్సిటీలో గురువారం జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించనున్న సభలకు సంబంధించిన పోస్టర్లను బుధవారం మక్తల్‌లో పీడీఎస్‌యూ నాయకులు విడుదల చేశారు. ఏప్రిల్ 13, 14 తేదీల్లో నిర్వహించే సభలను విజయవంతం చేయాలని అన్నారు. అదేవిధంగా నూతన విద్యావిధానాన్ని రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, సంధ్య, బాలు, రఘు, అజయ్, బాలు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



మరికల్: జిల్లా కేంద్రంలో ఈ నెల 17న నిర్వహించే అంబేద్కర్ జాతర పోస్టర్‌ను బుధవారం మరికల్‌లో జాతర మహిళా సంఘం కన్వీనర్ ఈశ్వరమ్మ తదితరులు ఆవిష్కరించారు. వేడుకలకు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో చంటి, మాధవ్, రమేష్, కమల్, శివకుమార్, బాల్‌రాజ్, రామప్ప పాల్గొన్నారు.

రేపు అయ్యప్ప స్వామి జయంతి వేడుకలు

నారాయణపేట రూరల్ : అయ్యప్ప స్వామి జయంతి వేడుకలను శుక్రవారం యాద్గీర్‌రోడ్డు లోని దేవాలయంలో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు మనోహర్‌గౌడ్ తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్రభాతసేవా, పంచామృతాభిషేకం, అలంకారపంక్తి, అర్చన, హారతి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. 11గంటలకు మొక్కలు నాటి, 12గంటలకు భక్తులకు అన్నదానం చేస్తామన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమ్మె నోటీస్

నర్వ: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోరుతూ..బుధవారం ఎంపీడీఓ రమేష్‌కుమార్‌కు సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విధులు చేపట్టి నాలుగేళ్లు పూర్తయినా తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించలేదని అన్నారు. ఈ మేరకు ఈనెల 28 నుంచి సమ్మె చేపడతామని అన్నారు. సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు.

ఆధార్ సెంటర్‌ను పునరుద్ధరించండి

అమరచింత: మండల కేంద్రంలో ఆధార్ సెంటర్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ చాంద్‌పాషాకు కేవీపీఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందించారు. ఈమేరకు ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మున్సిపల్ కేంద్రమైన అమరచింత పట్టణానికి మంజూరైన శాశ్వత ఆధార్ కేంద్రాన్ని రద్దు చేయడంతో మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి

• ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



మక్తల్‌లో సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు



ఊట్కూర్‌లో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి కేక్ తినిపిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు

మక్తల్: ప్రస్తుత వేసవి కాలంలో గ్రామాల్లోని ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సర్పంచ్‌లు, అధికారులకు సూచించారు. అవసరమైన చోట ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. బుధవారం ఎంపీపీ వనజ అధ్యక్షతన మక్తల్ ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి పనులు చేసేందుకు అందరి సహకారం అవసరం అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు వేసేందుకు సహకరించాలన్నారు. ప్రజాప్రతినిధులు దగ్గరుండి పనులు నాణ్యతగా చేయించుకోవాలన్నారు. ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో మహిళా సంఘాలు లేవని, ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించాలని ఎంపీటీసీ సభ్యులు బాల్‌రాంరెడ్డి అధికారులను కోరారు. సత్యవార్‌లో కరెంటు సమస్య అధికంగా ఉందని అధికారులు పట్టించుకోవడం లేదని సర్పంచ్ నారాయణరెడ్డి సభ దృష్టి తీసుకువచ్చారు. అదేవిధంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు ఎజెండా చదివి వినిపించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ సమస్యలపై అధికారులకు ప్రశ్నించారు. రోడ్ల పనులు సక్రమంగా చేయడంలేదని, మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయని, విద్యుత్ సరఫరాలో లోపాలు తదితరాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు , ఎంపీటీసీ సభ్యులు తదిరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: ఉపాధి హామీ పనులను ప్రజలు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. వైస్ ఎంపీపీ ఎల్లాగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధి హామీ కింద చేపడుతున్న పనుల వివరాలను ఈసీ శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. పథకంలో గ్రామపంచాయతీ పనులను చేపట్టాలని సూచించారు. ఇదిలా ఉండగా ఊట్కూరులో విద్యుత్ అధికారులు ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీ హనుమంతు ఆరోపించారు. కాగా గ్రామానికి మూడు స్విచ్‌లు మంజూరు అయ్యాయని వారంలో పనులు పూర్తి చేస్తామని విద్యుత్ ఏఈ బాలరాజు తెలిపారు. ఎంపీటీసీలకు ప్రత్యేకంగా మంజూరైన నిధుల వివరాలు తెలపాలని ఎంపీటీసీ హనుమంతు కోరగా వారం రోజుల్లో వివరాలు ఇస్తామని ఎంపీపీ ఎల్లాగౌడ్ హామీ ఇచ్చారు. రెండవ విడత గొర్రెల పంపిణీ ప్రారంభం అయ్యిందని పశువైద్యాధికారి మహదేవ్ తెలిపారు. బ్యాంక్ లింకేజీ రుణాలు, శ్రీనిధి రుణాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల మంజూరుపై ఏపీఎం నిర్మల మాట్లాడారు. రూ.10లక్షల వరకు రుణాలు మహిళలకు అందిస్తామన్నారు. అనంతరం విధుల్లో చేరి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే చేతులమీదుగా కేక్ కట్ చేశారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, సింగిల్‌విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎంపీడీఓ కాలప్ప తదితరులు పాల్గొన్నారు.

‘రైతులను మోసం చేయడం తగదు’

నారాయణపేట రూరల్ : పాలమూర్ పథకంలో నారాయణపేట జిల్లాకు తాగు, సాగు నీరు అందడం ఎంతో కష్టమని తెలిసినా బీఆర్ఎస్ నాయకులు రైతులకు కల్లబొల్లి మాటలు చెప్తూ మోసం చేస్తున్నారని జల సాధన సమితి కో కన్వీనర్ నర్సింహా విమర్శించారు. మార్కెట్‌యార్డులో జరిగిన కార్యక్రమానికి హాజరైన మంత్రి, ఎమ్మెల్యేలు మరోసారి పాలమూర్ ద్వారా నీరు అందిస్తామని చెప్పడం సరికాదన్నారు. జీఓ 69ను అమలు చేసి ‘పేట’ – కొడంగల్ ఎత్తిపోతల ద్వారా పొలాలను నీరు అందించాలన్నారు. జాయమ్మ చెరువును నింపడం వల్ల భూగర్భ జలాలు పెరిగి పట్టణానికి తాగునీరు పుష్కలంగా లభిస్తుందన్నారు. వరద జలాల కంటే నికర జలాలతోనే జిల్లాకు న్యాయం జరుగుతుందని, పంటలు పండి సస్యశ్యామలంగా మారుతుందన్నారు.

లక్ష్మీపూర్‌లో చలివేంద్రం ప్రారంభం



నారాయణపేట రూరల్ : మండలంలోని లక్ష్మీపూర్‌లో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు స్థానిక గ్రామసేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సర్పంచ్ రామ్మోహన్ ప్రారంభించారు. ఎంపీటీసీ బాలమణి, పంచాయతీ కార్యదర్శి సవిత, గ్రామ పెద్దలు, మల్లేష్, శ్రీనివాస్, శివకుమార్, పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

నారాయణపేట: తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2023 డైరీని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వనజ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి.శ్రీనివాస్ రావు, సీఈఓ జ్యోతి, జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు, ప్రధాన కార్యదర్శి రమేశ్‌కుమార్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఆవిష్కరణలో పాల్గొన్న జెడ్పీ చైర్ పర్సన్, తదితరులు

విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి



కృష్ణా: రాష్ట్ర అసెంబ్లీ ఎదురుగా ఈనెల 14న చేపట్టనున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, యువజన సంఘాల నాయకులు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు. నాయకులు మోనేష్, శంకర్ నాయక్, చెన్నయ్యగౌడ్, వెంకటేష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు నర్వకు కలెక్టర్ రాక

నర్వ: మండలంలోని పలు అభివృద్ధి పనుల పరిశీలనకు జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష బుధవారం వస్తున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలుంటే పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మధ్యాహ్నం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

‘సామాజిక సేవ చేయడం అదృష్టం’



మాట్లాడుతున్న జూలూరి రఘు

నారాయణపేట రూరల్ : సామాజిక సేవా కార్యక్రమాలను లయన్స్‌క్లబ్ ద్వారా చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు గవర్నర్లు జూలూరి రఘు, హరినారాయణ్‌బట్టడ్ పేర్కొన్నారు. టౌన్ లయన్స్‌క్లబ్ కమిటీ ఏర్పాటై ఏడాది పూర్తియిన సందర్భంగా సభ్యులు చేసిన సేవా కార్యక్రమాల పరిశీలనకు బుధవారం నిర్వహించిన చార్టెడ్ నైట్ కార్యక్రమంలో వారు పాల్గొని రికార్డులు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. తక్కువ సమయంలో ఎక్కువ కార్యక్రమాలను చేపట్టడంపై అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా లయన్ భవన్‌లో కొన్నేళ్లుగా మహిళలకు కుట్టు మిషన్ నేర్పిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నాగేశ్వరీ కుమారుడికి ఉన్నత చదువులకు రూ.45వేల చెక్కును అందించారు. అశోక్‌నగర్ పాఠశాలలోని చిన్నారులకు బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేణు, సురేష్, సూర్యప్రకాష్, స్థానిక అధ్యక్షుడు మొల్గాన్ జనార్దన్, సెక్రెటరీ సాయినాథ్, కోశాధికారి రవికుమార్‌గౌడ్, భీంచందర్, గందెఉమాకాంత్, ఆత్మారాం, కన్నజగదీష్ పాల్గొన్నారు.


‘కంటివెలుగు’ను వినియోగించుకోవాలి



ఊట్కూరు: ప్రభుత్వం చేపట్టిన రెండోవిడత కంటి వెలుగును ప్రజలు వినియోగించుకోవాలని సర్పంచ్ మాణిక్యమ్మ అన్నారు. మల్లెపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టరల భవానీ, కార్యదర్శి సుజాత, వైద్య సిబ్బంది జనార్దన్, మహేశ్వరి, కిరణ్‌బేడి తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

మరికల్: సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడవచ్చని డాక్టర్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. మరికల్ పీహెచ్‌సీలో సీపీఆర్‌పై బుధవారం ప్రజాప్రతినిధులు, ఆశాలు, ఏఎన్ఎంలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ సురేఖ, వైస్ ఎంపీపీ రవి, సర్పంచ్ గోవర్ధన్, ఎంపీటీసీ గోపాల్, రాజేష్, బస్వరాజ్, అరవింద్, సత్యానారాయణ పాల్గొన్నారు.



సీపీఆర్ విధానాన్ని వివరిస్తున్న డాక్టర్ రాఘవేంద్రరెడ్డి

ముగిసిన ఊరడమ్మ జాతర

దామరగిద్ద: మండలంలోని మద్దెల్‌బీడ్‌లో మూడు రోజులుగా నిర్వహించిన ఊరడమ్మ ఉత్సవాలు బుధవారం ముగిశాయి. తెల్లవారుజామున రెనిపట్ల, పొలిచల్లడం వంటి కార్యక్రమాలను చేపట్టారు. అదేవిధంగా ఉత్సవాల సందర్భంగా ట్రాక్టర్ రివర్స్ డ్రైవింగ్, వాలీబాల్, క్రికెట్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

వీధిదీపాల బాధ్యత ఎవరిది?

• ప్రశ్నార్థకంగా మారిన నిర్వహణ



నిర్వహణకు నోచుకోని వీధిదీపాలు

దామరగిద్ద: గ్రామ పంచాయతీలలో వీధిదీపాల ఏర్పాటు, మరమ్మతు తదితర అంశాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతోంది. వీధిదీపాల నిర్వహణను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించిడంతో నిర్వహణ ప్రశ్నార్థకం అవుతోంది. మండలంలోని 30 జీపీల్లో కేవలం కంసాన్‌పల్లి, వత్తుగుండ్ల, వత్తుగుండ్లతండా, క్యాతన్‌పల్లి, లింగారెడ్డిపల్లి, కందెన్‌పల్లి తదితర గ్రామాల్లో ఈఎస్ఎల్ కంపెనీ నిర్వాహకులు వీధి దీపాలకు అమర్చారు కానీ మిగిలిన గ్రామాల్లో ఏర్పాటు చేయకముందే ప్రభుత్వం వారి పనితీరుపై అసంతృప్తి ప్రదర్శించింది. నిర్వహణ బాధ్యతల నుంచి తప్పించింది. దీంతో ప్రస్తుతం నిర్వహణ అగమ్యగోచరంగా మారింది. పంచాయతీ నిధుల వినియోగంపై ప్రభుత్వం విధించిన కొర్రీలతో సర్పంచ్‌లు సైతం నిర్వహణను పట్టించుకోవడం లేదు. దీంతో ఆయాగ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. రాత్రివేళల్లో చీకటిగా ఉంటుండడంతో వీధుల్లోకి రావడానికి ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను అడుగుతుంటే తమ పరిధిలోని అంశం కాదని చెప్పి తప్పించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఒత్తిడి మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో కేవలం 30 శాతం వీధి దీపాలు ఏర్పాటు చేసుకునే అధికారం కల్పించారు. కానీ కొన్నిచోట్ల అంతకంటే ఎక్కువగా ఏర్పాటు చేయగా బిల్లులు రికార్డు చేయడం లేదు. దీంతో పెట్టిన డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారు.

పంచాయతీలకు అప్పగించాలి

ప్రైవేట్ సంస్థలకు వీధిదీపాల నిర్వహణ అప్పగించడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వారి పనితీరు సంతృప్తికరంగా లేకపోవడంతో పూర్తిగా ఏర్పాటు చేయకుండానే నిర్వహణ నుంచి తొలగించారు. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు. సర్పంచ్‌ల ఒత్తిడితో 30 శాతం మాత్రమే ఏర్పాటుకు అవకాశం ఇచ్చారు. ఇకనైనా ప్రభుత్వం వీధిదీపాల నిర్వహణపై పునరాలోచించాలి. పూర్తిస్థాయి నిర్వహణ బాధ్యతలకు గ్రామపంచాయతీలకు అప్పగించి సమస్య పరిష్కరించాలి.

సుభాష్, సర్పంచ్, గడిమున్కన్‌పల్లి

జిల్లా అధికారుల పరిధిలో ఉంది

వీధి దీపాల ఏర్పాటు ప్రైవేట్ సంస్థకు అప్పగించినప్పటి నుంచి ఈ అంశం జిల్లా అధికారుల పరిధిలోనే ఉంది. ఈ అంశంపై మాకు ఎలాంటి అధికారం లేదు. అయితే గ్రామాల్లో సమస్య నెలకొన్నందున్న 30 శాతం వరకు నిర్వహణ చేసుకొనేందుకు గ్రామ పంచాయతీలకు అధికారం కల్పించారు.

–రమణ, ఎంపీఈఓ, దామరగిద్ద

‘అధికారంలోకి రావడం ఖాయం’



మాట్లాడుతున్న వాకిటి శ్రీహరి

మక్తల్: కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో 14న జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లి విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు బుధవారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీపై కుట్రపూరితంగా వేటు వేయించారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో ప్రజలు బీజేపీకి తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. నాయకులు బి నర్సిములు, గణేష్‌కుమార్, ఆనంద్‌గౌడ్, విఘ్నేశ్వర్, గోవర్ధన్, సూర్యప్రకాష్, నరేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలి



మాగనూర్‌లో కేక్ కట్ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ధన్వాడ: గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం పర్మినెంట్ ఉద్యోగులుగా మార్చాలని ఎంపీపీ పద్మిబాయి అన్నారు. బుధవారం ధన్వాడ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు విధుల నిర్వహణలో నాలుగేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా సమావేశం నిర్వహించారు. కేక్ కట్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం మూడేళ్ల విధి నిర్వహణ అనంతరం పర్మినెంట్ చేస్తామని చెప్పినా నేటికి అమలు చేయడం లేదని అన్నారు. ఎంపీడీఓ సద్గుణ, ఎంపీటీసీ సభ్యులు మాధవి, గోవర్ధన్‌గౌడ్, సర్పంచ్‌లు నారాయణరెడ్డి, కృష్ణయ్య, మాధవరెడ్డి, పుణ్యనాయక్, గోవింద్‌నాయక్, చంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శి రాజు అన్నారు. బుధవారంతో పంచాయతీ కార్యదర్శులు విధి నిర్వహణలో నాలుగేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఎంపీడీఓ సమావేశ మందిరంలో కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీపీ శ్యామలమ్మ, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఏపీఓ సత్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ధన్వాడలో..

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మాగనూర్: మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాతో పాటు, అంబేద్కర్ కూడలిలో ఎన్‌హెచ్–167 రహదారిపై స్పీడ్ బ్రేకర్లు వేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాలు అన్నారు. రోడ్డును విస్తరణ పూర్తి చేసిన తరువాత వాహనాలు వేగంగా వెళ్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాగనూర్ ఇన్‌చార్జ్ తహసీల్దార్ అమీర్‌కు వినతిపత్రం అందజేశారు. అధికారులకు గతంలోనే ఈ విషయంపై విన్నవించినా స్పందించలేదని తెలిపారు. ఇప్పటికైనా స్పందించి స్పీడ్ బ్రేకర్లు వేయాలని లేనిచో గ్రామస్తులందరం కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. నాయకులు సాయికేత్, గ్రామస్తులు నర్సిములు, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

నర్వ: రేషన్ డీలర్ల సమస్యలపై సమష్టిగా పోరాటం చేద్దామని అప్పుడే పరిష్కారం అవుతాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.చంద్రశేఖర్ అన్నారు. బుధవారం నర్వలో రేషన్ డీలర్ల నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. అనంతరం మండల కమిటీ అధ్యక్షులుగా బాల్‌రాజు, గౌరవ అధ్యక్షులుగా ఎల్ వెంకటయ్య, కార్యదర్శిగా నర్సిములు, కోశాధికారిగా జలంధర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని మండల తహసీల్దార్ దయాకర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కాళప్ప, ఆర్ఐ కృష్ణారెడ్డి, అమరేందర్, జిల్లా కమిటీ నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు సుధాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వినోద్, రాఘవేందర్, రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రేషన్‌డీలర్లతో తహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఇతర అధికారులు

అనుబంధాలకు బలగం



పెద్దచింతకుంటలో సామూహికంగా బలగం సినిమా చూస్తున్న గ్రామస్తులు

మరికల్: ‘బలగం’ సినిమా తెలుగు ప్రజలను ఎంతలా మెప్పించిందంటే ఊరూ వాడా తెరలు వేసుకొని చూసేంతలా.. తెగిపోయిన బంధాలు తిరిగి కలిసేంతలా.. ఒకప్పుడు సాంకేతికత, టీవీలు, ఫోన్లు అంతగా ప్రాచుర్యం పొందని సమయంలో గ్రామాల్లో అందరూ కలిసి ఒక చోట చేరి సినిమాలు చూసేవారు. వీధి బాగోతాలను ఆస్వాదించేవారు. కానీ నేడు అలాంటి పరిస్థితులు లేవు కానీ బలగం మళ్లీ పల్లెల్లో పాతరోజుల్ని తీసుకొస్తోంది. కుటుంబ బాంధవ్యాల విలువను తెలుపుతూ విడిపోయిన ఆత్మీయులను కలుపుతోంది. అలాంటి బలగం సినిమా ప్రదర్శనకు జిల్లాలోని పల్లెలు పోటీ పడుతున్నాయి. ఇప్పటికే మరికల్, నర్వ, ఊట్కూర్, దామరగిద్ద మండలాల్లో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు ముందుకు వచ్చి సినిమాను ఎల్ఈడీ ప్రొజెక్టర్ల ద్వారా ప్రదర్శిస్తున్నారు. ఇందు కోసం రూ. 12 వేల వరకు వెచ్చిస్తున్నారు. ప్రతీ ఊర్లో ఈ చిత్రాన్ని ప్రదర్శించేందుకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యువజన సంఘాలు ముందుకు వస్తున్నారు. సినిమా చూసి పల్లెజనం కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఆత్మీయులకు తిరిగి దగ్గరవుతున్నారు.



మరికల్‌లో..